# ఆ టోపీ..కండువా..!



ఢిల్లీ, తొలివెలుగు: ప్రధాని మోడీ డ్రెస్సింగ్ స్టయిల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తల పాగా కానీ, కండువా గానీ, డ్రెస్ గానీ ఇలాఏదోఒకప్రత్యేకత చాటుకుంటారు. తాజాగా రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రధాని డ్రెస్సింగ్ స్టయిల్ వైరల్ అవుతోంది. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందరి దృష్టి ప్రధాని మోడీవైపే ఉంది. దానికి కారణంఉత్తరాఖండ్ టోపీ, మణిపూర్ కండువా. రిపబ్లిక్ వేడుకల్లో ఉత్తరాఖండ్ సంస్కృతిని ప్రతిబింబించే మెరూన్ రంగు టోపీని ధరించారు మోడీ. దానిపైఆ రాష్ట్ర చిహ్నమైన బ్రహ్మకమలం ఉంది.అలాగే మణిపూర్ పర్యటనలోతనకు బహూకరించిన ప్రత్యేకమైన కండువాను కూడా మెడలో వేసుకున్నారు ప్రధాని.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వైరల్ న్యూస్..

నౌకరీ రాకున్నా చావులే..
నౌకరీ ఉన్నా చావులే..

అప్పట్ల నిరుద్యోగులు
ఆత్మహత్య చేసుకునేది..

ఇప్పుడు ఉద్యోగులు గూడా
ఆత్మహత్య చేసుకుంటాన్రు

జై బంగారు తెలంగాణ..


# తొలి వెలుగు

గురువారం,
27 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్

డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)


# శక్తిమాన్ భారత్

## శౌర్యం చాటిన 'ఘన' తంత్రం









ఢిల్లీ, తొలివెలుగు: 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా అంబరాన్నంటాయి. త్రివర్ణ పతకం ఊరూ వాడా రెపరెపలాడింది. దేశ అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని అంతా ప్రతిజ్ఞ పూనారు. ఢిల్లీలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ జాతీయ పతాకాన్నిఎగురవేశారు. రాజ్ పథ్ లో సాయుధ దళాలు 21తుపాకులతో వందనం సమర్పించాయి. రాష్ట్రపతితో పాటు ప్రధాని నరేంద్ర మోడీ, సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.అంతకు ముందురాజ్‌పథ్‌కు సమీపంలోని నేషనల్ వార్ మెమోరియల్ దగ్గర అమర జవాన్లకు ప్రధాని నివాళులు అర్పించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- దేశవ్యాప్తంగా రెపరెపలాడిన త్రివర్ణం
- ఢిల్లీలో త్రివిధ దళాల శక్తి ప్రదర్శన
- ఆకట్టుకున్నసీమాభవాని.. నారీశక్తి
- వాయుసేన విన్యాసాల హోరు
- ఆకట్టుకున్న ట్యాంకులు, మిస్సైల్స్, శకటాలు
- ఉగ్ర హెచ్చరికల నేపథ్యంలో.. భారీ భద్రత

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి కావస్తున్నసందర్భమిది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ థీమ్ తో నిర్వహించిన రిపబ్లిక్ డే సంబరాల్లో తొలిసారి భారత వాయుసేనకు చెందిన 75 విమానాలతో విన్యాసాలు నిర్వహించారు. పాత వాటితోపాటు ఆధునిక ఎయిర్ క్రాఫ్ట్ లు, రఫేల్, సుఖోయ్, జాగ్వర్ తో గగనతలంలో చేసిన విన్యాసాలతో వీక్షకుల ఒళ్లు గగుర్పొడిచింది.

## ఆ వీరులకు సలాం

### కరోనా వారియర్స్‌పై ప్రశంసలు



హైదరాబాద్, తొలివెలుగు:

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఎం కేసీఆర్ రాష్ట్రప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇది భారతదేశం జరుపుకునే అతిపెద్దప్రజాస్వామ్య పండగని గవర్నర్ అన్నారు.రాజ్యాంగ నిర్మాతలకునివాళిఅర్పించారు. 75 ఏళ్ల స్వాతంత్ర వేడుకలు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్నవేళ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మా తుర్కు సలాం!



- 15 వేల అడుగుల ఎత్తున..!

లద్దాఖ్, తొలివెలుగు: శరీరాన్నిగడ్డకట్టించే చలిలో సైతం సరిహద్దుల్లోని సైనికులు రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.దేశ భక్తి ముందు వెన్ను విరిచే చలిని లెక్క చేయలేదు జవాన్లు.లద్దాక్‌లో మైనస్ 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో ఐటీబీపీ భద్రతా దళాలు గణతంత్ర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వాహించాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అన్నీకుదిరితే..మార్చిలో!

హైదరాబాద్, తొలివెలుగు:

బడ్జెట్ సమావేశాలను మార్చిలో నిర్వహించాలని తెలంగాణ సర్కారు ప్లాన్‌చేస్తోంది.ఫిబ్రవరి 1న కేంద్రబడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 11వరకు పార్లమెంట్‌లో ఈమొదటి విడత బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సైతం ఫిబ్రవరిలోనే బడ్జెట్ సమావేశాలు పెట్టుకోవాలని ఆలోచన చేస్తోంది. అయితే కొన్ని రోజులుగాకరోనా కేసుల తీవ్రతపెరగడంతో ఫిబ్రవరిలో సమావేశాల నిర్వహణపై అనుమానాలు కూడా వస్తున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# డ్రగ్స్ మాటెత్తారో..!

## సీఎం సీరియస్ వార్నింగ్

హైదరాబాద్, తొలివెలుగు:

కొన్నేళ్ల నుంచి తెలంగాణలో డ్రగ్స్ వాడకం బాగా పెరిగింది.పబ్స్ లో,పార్టీల్లో సైలెంట్‌గా మత్తులో ప్రముఖులు,యువత జోగుతోంది. ఈనేపథ్యంలో సీఎంకేసీఆర్ డ్రగ్స్ వాడకంపైకీలకవ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్అనే మాటే వినపడకుండా కఠినంగా వ్యవహరించాలనిఆదేశాలుజారీచేశారు.రాష్ట్ర డీజీపీ, హైదరాబాద్ సీపీలతో కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో స్టేట్ పోలీస్ అండ్ ఎక్సైజ్ కాన్ఫరెన్స్ జరపాలని నిర్ణయించారు సీఎం. డ్రగ్స్‌కేసులో దోషులుగా తేలినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని




**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఇక సహించం!

## గూండా రాజకీయాలు అడ్డుకుంటాం
## రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీజేపీ ప్లాన్



హైదరాబాద్, తొలివెలుగు:

ఎంపీ అరవింద్‌పై దాడి ఘటనను బీజేపీ సీరియస్‌గా తీసుకుంది. గురువారం నిజామాబాద్ కు వెళ్తున్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.టీఆర్ఎస్ దాడిలో గాయపడిన కార్యకర్తలను, నేతలను ఆయన పరామర్శించనున్నారు.బీజేపీరాష్ట్ర కార్యాలయంలో అందుబాటులో ఉన్న ముఖ్యనేతలతో బండి సమావేశ మయ్యారు. తెలంగాణలో ప్రజాప్రతినిధులపై జరుగుతున్న దాడుల అంశంపై చర్చించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కేసీఆర్ రాజు.. మోడీ రారాజు

హైదరాబాద్, తొలివెలుగు:





తెలంగాణలో ప్రజలకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. గాంధీభవన్‌లో 73వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు.దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల హక్కులను కాలరాస్తూపాలన సాగిస్తున్నాయని విమర్శించారు రేవంత్. ఖమ్మంలో మిర్చి రైతులు గిట్టుబాటు ధర కోసం ఉద్యమిస్తే కేసులు పెట్టి దొంగల్లా జైల్లో పెట్టారని మండిపడ్డారు.నేరెళ్లలోఇసుకమాఫియాను ప్రశ్నిస్తే యువకులను అరెస్ట్ చేసి హింసించారని.. భద్రచలంలో ఆదివాసీ మహిళనుచెట్టుకుకట్టేసి కొట్టి దుర్మార్గంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ రాక్షసపాలనకువ్యతిరేకంగాత్వరలో జైల్ భరో చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులు

- ఇద్దరూ ఇద్దరే అని రేవంత్ సెటైర్లు
- తెలంగాణలో శాంతిభద్రతలు కరవు!
- రైతును జైల్లో పెట్టిన ఏకైక రాష్ట్రమిదే
- హక్కుల కోరితే... ఆదివాసీలకు చిత్రహింస
- రాక్షస పాలనపై త్వరలో కాంగ్రెస్ జైల్ భరో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పద్మభూషణ్ నాకొద్దు!

కోల్ కత్తా, తొలివెలుగు: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్‌పురస్కరాన్నిసీపీఎం సీనియర్ నేత, బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య తిరస్కరించారు.ఈఅవార్డుపై ఇంత వరకూ తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు.ఒకవేళ ప్రభుత్వంనిజంగా తనకు పద్మ అవార్డు ఇవ్వాలని నిర్ణయించి ఉంటే..దానిని తాను వెనక్కి ఇచ్చేస్తాననిభట్టాచార్యతెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వవర్గాలు కూడా స్పందించాయి.కేంద్ర హోంశాఖకార్యదర్శిభట్టాచార్యను ఈ అవార్డుకి ఎంపిక చేసినట్టు ఆయనభార్యకు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

